కథ

# ఆకాశరామన్న

**''ఇవ్వాళే పెళ్ళి చూపులు! మధ్యాహ్నం లీవుపెట్టిరా!'' తండ్రి ఇచ్చిన అల్టిమేటం వినగానే రాంబాబు మూడ్ పాడయిపోయింది. ''పదోసారి!'' తనలోతనే వెటకారంగా అనుకుంటూ బాంకుకు బయలుదేరాడు.**

తన పెళ్ళిచూపుల ప్రహసనం గురించి ఆలోచిస్తూ నిట్టూర్చాడు రాంబాబు. అందిరికీ పెళ్ళి చూపులు ఆనందాన్నీ, ఆహ్లాదాన్నీ కలిగిస్తాయట. ఒక రకమైన ఉత్కంఠ కూడా ఉంటుందట. తనకి మాత్రం పరీక్షకు వెళుతున్నంత టెన్షన్‌గా ఉంటోంది.

నిత్యం సిటీబస్సుల్లో, బస్టాపుల్లో ఎంతోమంది అందమైన అమ్మాయిలు కనబడేవారు. వీళ్ళలో ఎవరో ఒక అందాలరాశిని ఎంచుకుంటే అయిపోతుంది కదా అనుకునేవాడతను.

బాంకు ఉద్యోగం దొరికినప్పటి నుండీ ఆ పనిలో పడ్డాడు.

అదేం దురదృష్టమో తను పెళ్ళి చూపులకి వెళ్ళి చూడబోతే ఒక్కమ్మాయి కూడా అందంగా కాదు కనీసం ఒక మాదిరిగా కూడా ఉండడం లేదు. ఏడ్చుకుంటూ తిరిగి రావలసి వస్తోంది.

మొదటి పెళ్ళిచూపులకి కోటి కోర్కెలతో బయలుదేరాడు తను. అన్నీ బానే ఉన్నాయి. అదొక్కటే లోపం అమ్మాయి ఇంచుమించు ఆరడుగులుంది. తనేమో అయిదూ ఆరు.

పెళ్ళికొడుకు పొట్టయినా ఫర్వాలేదని అమ్మాయీ, ఆమె తరపువారూ ఉదారంగా ఉన్నారు. అయినా తను ఒప్పుకోలేదు. ఇదేమైనా సినిమానా లెన్స్ ఎడ్జస్ట్ చేసి చూపించడానికి? కుదరదుగాక కుదరదని వద్దనేశాడు.

రెండోసారి కూడా ఉత్సాహంగానే వెళ్ళాడు పెళ్ళి చూపులకి. అమ్మాయి కాటుకరంగు. మేకప్‌లో మరింత భయంకరంగా ఉండి పారిపోయొచ్చాడు.

ముచ్చటగా మూడోసారి అమ్మాయి రంగూ, రూపూ బానే ఉన్నాయి. ఎటొచ్చీ కాస్త వెడల్పు ఎక్కువగా ఉందంతే. ఆమె వెనక తను నిలబడితే ఆచూకీ దొరక్కుండా దాక్కోవచ్చు.

ఇలా తొమ్మిది పెళ్ళి చూపులూ తనకి విషాదాన్నే మిగిల్చాయి.

తొలిచూపు, తొలిప్రేమలాంటివి పక్కనబెట్టి అసలు ఆడపిల్లలంటేనే భయపడే స్థితికి దిగజారాడు తను.

సాయంత్రం రాంబాబు పెద్దల సాయంతో జగమే మాయా బ్రతుకేమాయా అనుకుంటూ జీవచ్ఛవంలా పెళ్ళి చూపులకి వెళ్ళాడు. భయపడుతూ అమ్మాయిని చూసి షాక్ తిన్నాడు. పెళ్ళి కూతురు సీత ముద్దబంతిలా ఉంది. పచ్చగా చురుగ్గా ఉంది.

రాంబాబు షాక్ నుంచి తేరుకునే లోగానే కట్నకానుకలు అన్నీ ఓ.కే. అయిపోయాయి. అందరూ నవ్వుకుంటూ లేచారు. ఇంటికి రాగానే అంతా రాంబాబునభినందించారు:

''ఎట్టకేలకు తగినపిల్ల దొరికిందిరా నీకు!'' అన్నారు. విషయం తెలిసి రాంబాబు బామ్మ మరచెంబుతో సహా దిగింది.

రాంబాబు తండ్రి ''వెధవకి కళ్యాణ గీత లేదేమో అనుకున్నాంగానీ ఎలాగయితేనేం వీడి పుణ్యం పుచ్చి బంగారు బొమ్మలాంటి పిల్ల కుదిరింది'' అన్నాడు బామ్మతో. వంతపాడింది రాంబాబుతల్లి.

బామ్మకి తిక్కరేగింది. ''ఏమిట్రా! నా మనవడికి పెళ్ళికావడం కష్టమన్నట్టు మాట్లాడుతున్నారేంటి మీరంతా! వాడికేం తక్కువనీ! నా మనవడు బంగారం. రూపంలో చంద్రుడు. గుణంలో రాముడు. వాడికిసాటి రాగల కుర్రాడు మీ టౌన్ మొత్తంలో ఒకడు కూడా ఉండడు'' అంది జబ్బచరుస్తూ!

రాంబాబు సిగ్గుపడ్డాడు ఆ పొగడ్తలకి. ''నా మనవడిలాంటి మొగుడు దొరకడానికి ఆ పిల్ల బంగారు పుష్పాలతో భగవంతునికి పూజ చేసి ఉంటుంది'' అంది బామ్మ ఆనందభాష్పాలతో. సెంటిమెంట్ పండే ఆ సీన్లోంచి జనమంతా ఠక్కున తప్పుకున్నారు. రాంబాబు బామ్మతో మిగిలాడు.

బామ్మ మనవడిని ఎడాపెడా పొగుడుతూ దిష్టితీసింది. దాంతో రాంబాబు ఛాతి ఆత్మవిశ్వాసంతో మూడంగుళాలు పొంగింది.

హనుమంతుడికి తన బలం పొగిడితే తెలిసినట్లు రాంబాబుకి జ్ఞానోదయమైంది. ''నిజమే తనకంటే ఉత్తమ పెళ్ళి కొడుకెవరుంటారు?'' కాలర్ సద్దుకుని ఓసారి తల దువ్వుకున్నాడు.

తన గొప్పతనం గురించి సీతకు వివరించాలని మనసు ఉవ్విళ్ళూరింది. కానీ సీతను కలిసే ఛాన్స్‌లేదు. ఒక ప్రేమలేఖ రాస్తే! అబ్బే! నా గురించి నేనే చెప్పుకుంటే డబ్బాకొట్టుకున్నట్టుంటుంది. బాగా ఆలోచించాక ఒక ఉపాయం తట్టింది రాంబాబుకి. ఒక ఆకాశరామన్న ఉత్తరం రాస్తే బావుంటుందని. అనుకున్నదే తడవు మొదలుపెట్టాడు.

సీతగారికి,

అభినందనలు, మీలాంటి మంచిపిల్లకు మా రాంబాబులాంటి వ్యక్తి దొరకడం మీ అదృష్టం. ఈరోజుల్లో రాంబాంబులాంటి మంచి కుర్రాళ్ళు అరుదు. దురలవాట్లు లేవు. ఆడపిల్లలకి సైట్‌కొట్టడం లాంటి రౌడీవేషాలు లేని ఉత్తముడు.

రాంబాబుది బ్యాంక్ ఉద్యోగం. అయిదు సంవత్సరాల సర్వీసుంది. మంచి జీతం. బోలెడన్ని ఋణసౌకర్యాలు. కావాలనుకుంటే వెంటనే ఇల్లు కట్టుకుని ముగ్గు వేసుకోవచ్చు. దేశమంతా పాటలు పాడుతూ తిరిగే ప్రయాణ సౌకర్యం. వెరసి సహృదయుడు రాంబాబు. అటువంటి వ్యక్తికి భార్య కావడంతో మీ జన్మ ధన్యమవుతుంది.

త్వరలో ఆ శుభకార్యం జరగాలని కోరుకుంటూ

ఇట్లు

ఆకాశరామన్న

ఉత్తరం తన పేరు మీద రావడంతో, సీత నేరుగా అందుకుని చదివి ఆనందపడిపోయింది. ఎవరో పెద్ద మనిషి తనని దీవిస్తూ రాశాడు అని మురిసిపోయింది.

ఆ రోజు నుంచీ సీత, ఊటీ, సిమ్లా, కొడైకెనాల్, డార్జిలింగుల్లో మాత్రమే రాంబాబుతో డ్యూయెట్లు ఊహించడం మొదలుపెట్టింది. ఏ సినిమాపాట ఎక్కడ తీశారో గుర్తుపెట్టుకుంటోంది ఆ ప్రదేశాలన్నీ భర్తతో చూడాలని.

తను రాసిన ఉత్తరం సీత చదివి ఏమనుకుందో? అన్న ఆలోచన రాంబాబుకి చాలా కిక్ ఇస్తోంది. ఇలా అనుకుంటూ ఉండగా రాంబాబుకి ఓ ఉత్తరం వచ్చింది. ఆత్రంగా విప్పి చదివాడు.

కాబోయే పెళ్ళికొడుకు రాంబాబుకి,

మీ అదృష్టానికి నేను ఈర్ష్య పడుతున్నాను. ఎంతో పుణ్యం చేసుకుంటే తప్ప సీత వంటి భార్య దొరకదు. ఆమె పవిత్రతలో నిజంగా సీతే! ఇంటి పేరు లావణ్యం. ముద్దుపేరు సుకుమారం. మనసు చూస్తే మాధుర్యం, సొగసుచూస్తే సౌందర్యం.

మీరామెను దేవతలా పూజించాలి. దేవిలా ఉపాసించాలి. ప్రియురాలిగా ఆదరించాలి. ఇల్లాలిగా గౌరవించాలి. అప్పుడే నా మనసుకు శాంతి దొరుకుతుంది. మీ దంపతులకి నా ఆశీస్సులు.

ఇట్లు

మీ శ్రేయోభిలాషి

లెటర్ చదవగానే కొంతసేపు రాంబాబు ఆనందించాడు. నాకు తగిన పిల్ల సీతేలే అనుకుంటూ పాట కూడా అందుకున్నాడు. మరుక్షణంలో బుర్రలో ఏదో పేలినట్లయ్యి మొహం మాడిపోయింది. శ్రేయోభిలాషులు సాధారణంగా కొంపలు కూల్చడానికి ఉత్తరాలు రాస్తారుకానీ ఇలా దీవెనలిస్తూ రాయరు. ఈ దరిద్రుడె

వడో నన్ను వెక్కిరించడానికే రాశాడు.

వీడు బహుశా 'నీ సుఖమే నే కోరుకున టైప్ భగ్న ప్రేమికుడై ఉంటాడు. కరెక్ట్ అమెన తగా వర్ణిస్తున్నాడు కాబట్టి, సందేహం లేదు. వీడూ, సీతా గాఢంగా ప్రేమించుకునుం టారు. చేలగట్లంటా, పుట్లంటా పాటలు పాడుకొని ఉంటారు. పెళ్ళికి కులగోత్రాల డ్డొచ్చి ఉంటాయి. ఇద్దరం 'గుడ్‌బై'

పోయాడు. కాళ్ళీడ్చుకుంటూ బామ్మ దగ్గర చేరి ''బామ్మా! నాకీ పెళ్ళొద్దే!'' అన్నాడు దిగులుగా.

బామ్మ మనవడి తలపై చెయ్యేసి ''పిచ్చి సన్యాసీ! పెళ్ళి దగ్గరికిరా గానే అందరికీ అలాగే అనిపి స్తుంది. మీ తాతగారు కూడా ఇలాగే అన్నారట పెళ్ళికి ముందురోజు. ఎప్పుడూ చెప్పి నవ్వే

రాంబాబు నిట్టూర్చాడు. ''బామ్మ ఒకతే నాకు దోస్తు. నా బాధ ఇంకెవరికి చెప్పుకోవాలి? అమ్మ నన్ను వెర్రివెంగళాయిని చూసినట్టు చూస్తుంది. నాన్నేమో శత్రువుని చూసినట్టు అనుమానంగా చూస్తాడు. ఈ పెళ్ళొద్దంటే బుర్ర రామకీర్తన పాడెయ్యడూ!'' అనుకు న్నాడు. చివరికి తనగోడంతా ప్రియమిత్రుడు సుబ్బారా వ్‌కి చెప్పుకున్నాడు. ఇద్దరూ కలిసి ఒక మాస్టర్ ప్లాన్ వేశారు.

ఇద్దరూ మర్నాడే సీత ఊరికి ప్రయాణమయ్యారు. ఆ ఊళ్లో ఒక కిళ్ళీకొట్టు వాడి దగ్గర చేరి కూల్‌డ్రింక్‌లు తాగి యాభై రూపాయల నోటిచ్చి చిల్లర ఉంచుకో మ్మన్నారు. సీత సంగతి చెప్పి ''ఆ అమ్మాయి ఎలాంటిది? మంచిపి ల్లేనా?'' అన



చెప్పేసుకునుంటారు. వాడింకా త్యాగమూర్తిలా ఫోజు కొట్టి ఈ ఉత్తరం రాసి ఉంటాడు వెధవ!

రాంబాబు మనసు చేదు తిన్నట్లయింది. మళ్ళీ చదివాడు. ఈర్ష్యపడుతున్నాడుట వెధవ. వీడెవడు మధ్య అసూయపడడానికి! పుణ్యం చేసుకుంటే తప్ప ఆమె దొరకదట. వెధవకి ఎంత ఏడుపో! సీత పవిత్రత గురించి సర్టిఫికెట్టిస్తున్నాడు త్రాష్టుడు.

రాంబాబుకి పెళ్ళి ఆనందం ఆవిరైపోగా నీరసపడి

వారు'' అనేసి సాయిబాబా విభూతి తెచ్చి మొహానపె ట్టింది.

''ఇప్పుడిలాగే అంటావురా శుంఠా! పెళ్ళయిన మూడు రోజులకే పెళ్ళాం లోకమైపోతుంది. ఈ ముసల్ది ఎప్పుడుపోతుందీ అంటావ్‌రా!'' అనేసి నవ్వుకుంటూ వెళ్ళిపోయింది.

**అల్లూరి గౌరీలక్ష్మి**

డిగారిద్దరూ. వాడు మొహం అయిష్టంగా పెట్టి వెంటనే సర్దుకున్నాడు. అటుగాపోతున్న ఓ యాభయ్యేళ్ళ సన్న పాటి వ్యక్తిని చూపించి ''ఆయనే సీత ట్యూషన్ మాష్టారు. ఆయన్నడిగితే వివరాలు బాగా తెలుస్తాయి'' అన్నాడు.

ఇద్దరూ ఒక్క పరుగులో ఆయన్ని కలిసి వచ్చిన పని చెప్పారు. ''మా ఇంటికి వెళ్ళి తీరిగ్గా మాట్లాడు కుందాం'' అని ఇంటికి తీసుకెళ్ళాడాయన. ''రండి

మీరు 'త్రిస్కైడ ఫోబియా' అనే మాట విన్నారా? ఇది గ్రీకు పదం కాదు. లాటిన్ పదమూ కాదు. ఆస్ట్రోఫిజిక్స్‌లోని మాటయి వుండవచ్చు. దీనిని సైకాలజిస్టులు కల్పించారు. 13 అంటే భయం కలగడానికి, అది దురదృష్ట సంఖ్య అనుకోవడానికి కారణం ఏమిటి?

13 అంకె దురదృష్టమని ఏనాటి నుంచో చెబుతారు. తీన్, తేరా, అట్, అఠారా (3,13,8,18) మంచివికావని ఓ సామెత.

పూర్వం 13 మంది భోజనానికి వెళ్లారు. అందులో ఒకడు ద్రోహిగా మారి ఏసుక్రీస్తును శిలువ వెయ్యడానికి కారకుడైనాడు. దీనినే 'లాస్ట్ సప్పర్' అంటారు.

ఏ నెలలోనైనా 13వ తేదీ శుక్రవారం అయితే అసలు మంచిది కాదంటారు. ఆనాడే ఏసుక్రీస్తును శిలువపై చంపారు. ఆరోజే అవ్వ నిషిద్ధమైన పండు తింది.

# 13 అంకె మంచిది కాదా?

జలాంతర్గామి ముంపు

13 ఏళ్లు అమెరికన్ నౌకాదళంలో పని చేసిన ఒక జలాంతర్గామిలో సర్ హార్బర్ట్ విల్కిన్స్ 1930లో ఉత్తరధ్రువ యాత్రకెళ్లి తిరిగి రాలేదు.

1960లో 13 మంది ప్రయాణీకులతో బయలుదేరిన 13వ నెంబరు విమానం (ఇండియన్ ఎయిర్‌లైన్స్ వైకౌంట్) కూలిపోయింది. 13 మంది మరణించారు.

విన్‌స్టన్ చర్చిల్ ఒక కాన్వాయిలో తన కారు 13వ కారుగా వుండడానికి ఒప్పుకోలేదు. సెనెటర్ జార్జి బ్రూం (అమెరికా) 13వ నెంబరు సెనెటరుగా తన నామినేషన్ దాఖలు చెయ్యడానికి నిరాకరించాడు.

13 అంకె కూడా మంచిదే మరి!

అమెరికా స్వాతంత్ర్య ప్రకటనపై 13 మంది సంతకాలు చేశారు. 13 రాష్ట్రాల ప్రతినిధులు వీరు. అమెరికన్ జెండాలో 13 చారలున్నాయి. అమెరికా కోట్ ఆఫ్ ఆర్మ్స్‌లో 13 అక్షరాలున్నాయి.

నార్వే ఎక్స్‌ప్లోరర్ నాన్‌సెన్ మార్చి 13,1839న 13 మందితో ఒక నౌకలో ఉత్తర ధ్రువం దగ్గరకు వెళ్లి 1896 ఆగస్టు 13న తిరిగిరాగా, జియోగ్రాఫిక్ సొసైటీ ఫిబ్రవరి 13న తమ వార్షిక సమావేశంలో వారికి విందు చేసింది.

13 అంకె మంచిది కాదనుకోవడం కేవలం భయజనితం. ఆ భయానికే త్రిస్కైడ ఫోబియా అని పేరు పెట్టారు సైకాలజిస్టులు!

-బద్దిగం పాండురంగారెడ్డి

బాబూ!'' అంటూ ట్యూషన్లు చెప్పే గదిలో బెంచి ద ఇద్దర్నీ కూర్చోబెట్టి పాఠం అందుకున్నాడు.

''పెళ్ళి మూడు రోజులుందనగా పెళ్ళి కూతురి గురించి ఆ ఊరికేవచ్చి అరా తీస్తారా? ఎంత ధైర్యమ్రా మీకు!'' అంటూ పిల్లల్ని కొట్టేబెత్తంతో అందినచోట్లా కొడుతూ తిట్లదండకం సాగించాడు. ''రత్నంలాంటి పిల్లననుమానిస్తారా! ఇప్పుడు నేను సర్టిఫికెట్ ఇస్తే పెళ్ళాడి లేకపోతే మానేస్తావా! మీలాంటి వాళ్ళ కోసం నేనున్నాను తెలుసా! నేనసలు జనంలో ఉన్న నక్సలైట్‌నర్రా! తల్చుకుంటే కాల్చిపడెయ్యగలను! పోనీ వదిలేస్తున్నాను!'' అని ముక్తాయింపు ఇచ్చాడు. ఊపిరి పీల్చుకునేలోగా మళ్ళీ అందుకున్నాడు.

అలా అరగంట నరకయాతన పెట్టి ''మంచి నీళ్ళు తెస్తానుండండి'' అని బెత్తం పక్కకి పారేసి లోపలికి వెళ్ళాడాయన. ఆయనటు తిరగ్గానే ఇద్దరూ ఒకే పరుగు తీసి బస్టాండులో ఆగారు. అక్కడాగి ఉన్న బస్సెక్కి అది బయలుదేరాక ఊపిరిపీల్చుకున్నారు.

''ఈ పిచ్చి నక్సలైట్ గాడెక్కడ దొరికాడ్రా బాబూ! ఎలిమెంటరీ స్కూలు పిల్లల్ని కొట్టినట్టు కొడుతున్నాడు'' దెబ్బలు చూసుకుంటూ మొత్తుకున్నాడు సుబ్బారావు.

''పదిమందినీ పిల్చి పంచాయితీ పెట్టలేదు. అదే నాకు ఆనందంగా ఉంది. అందుకే మాట్లాడకుండా పడ్డాను తిట్లూ, దెబ్బలూ'' అంటూ రిలీఫ్‌గా నిట్టూర్చాడు రాంబాబు.

అనుకున్నట్టుగానే ఫెళ్ళున సీతారాంబాబుల కళ్యాణం జరిగిపోయింది. శోభనం ఏర్పాట్లు కూడా జరిగాయి. సీత సిగ్గులు జల్లుకుంటూ రాంబాబు దగ్గరికి వచ్చేసింది. ఆమెను పక్కన కూర్చోబెట్టుకుని ఆమె బెరుకు, తన బెరుకుపోవడానికి ఆ కబురూ, ఈ కబురూ మొదలుపెట్టాడు. తమ బంధువుల పేర్లు, వాళ్ళ ఊర్లూ చెప్పాడు రాంబాబు.

''సీతా నిన్ను పొగుడుతూ నాకో లెటరు వచ్చింది తెలుసా?'' అన్నాడు రాంబాబు సీతవైపు ప్రేమగా చూస్తూ.

''ఏమని?'' అంది సీత సిగ్గుగా.

''నువ్వు మంచి అమ్మాయివని. అది చదివి చాలా ఆనందపడ్డాను తెలుసా?'' అన్నాడు నక్సలైట్ మాస్టారి దెబ్బల వర్షం గుర్తొచ్చి గుటకమింగి.

''బహుశా మనిద్దరికీ ఒకేసారి ఎవరన్నా రాశారామో'' అంది సీత నవ్వుతూ.

గొంతుకేదో అడ్డం పడినట్టయ్యి తేరుకుని ''నీకేమనొచ్చింది?'' అన్నాడు రాంబాబు.

''మీరు చాలా మంచివారని, అది చదివి నేనూ చాలా సంతోషపడ్డాను'' అంది తలొంచుకుని.

''నువ్వా లెటరు ఎవరికన్నా చూపించావా?'' ఆత్రుతగా అడిగాడు.

''మా తమ్ముడికీ నాకూ తప్ప ఎవరికీ తెలీదు'' అంది సీత.

''బావోయ్! నీకు ఆకాశరామన్న ఉత్తరం రాసింది నేనే!'' అరుస్తూ బీరువాల వెనక దాక్కున్న పదమూడేళ్ళ శీను బైటికొచ్చి గబుక్కున మంచం ఎక్కి దూకి తలుపు వైపు పరుగుతీశాడు.

రాంబాబూ, సీతా తెల్లబోయారు.

హఠాత్తుగా శీను తలుపుతియ్యడంతో చెవులూ, శరీరాలూ తలుపులకాన్చి నూతన దంపతుల మాటలు వింటున్న అమ్మలక్కలు టుపుక్కున శీను మీద పడ్డారు.

''చచ్చాన్రా దేవుడోయ్!'' అన్నాడు శీను కిందపడి. వాడిపైబడిన ఆడవాళ్ళు లేచి చేతులు దులుపుకున్నారు.

ఈ కామెడీ సీను చూడడానికి పెళ్ళిపందిట్లో పడుకున్న పిల్లా, మేకా, పెద్దలు అంతా లేచి వచ్చారు. కడుపుబ్బేలా నవ్వుతూ, పొట్టలు చేత్తోపట్టుకుని తొంగి తొంగి చూశారు.

మంచంపై రాంబాబు, మతమేసుకుని బిత్తరపోయి ఉన్నాడు. మంచం పక్కన సీత తలొంచుకుని చీరకొంగు వేలికి చుట్టుకుంటూ నవ్వాపుకుంటోంది.

ఇంతలో ఓ పెద్ద ముత్తయిదువ వచ్చి శ్రీనుగాణ్ణీ, మిగిలిన వాళ్ళనీ బైటికి లాక్కుపోయింది. ''తలుపేసుకో సీతా!'' అంటూ తలుపులు దగ్గరికి లాగింది.

ఒక్కంగలో మంచంపై నుంచి ఉరికి తలుపువేశాడు రాంబాబు. చొక్కా చేతులు పైకిలాక్కుంటూ సీత దగ్గరగా వచ్చాడు.

''మరయితే మీకు లెటరు రాసింది?'' అరిచేత్తో తెరిచిన నోరు మూసుకుంటూ ఆశ్చర్యంగా అంది సీత.

''మీ తమ్ముడు'' అన్నాడు నవ్వుతూ రాంబాబు.

''మరి నాకు రాసింది?'' అడిగింది సీత.

''నీ మొగుడు!'' అన్నాడు సీతను దగ్గరకు తీసుకుంటూ.

ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసింది సీత. తేరుకుంటూ ''అయితే బావా, బావమరిదిలిద్దరూ ఆకాశరాముళ్ళేనన్నమాట!'' అంది కిలాకిలా నవ్వేస్తూ.

ఆమె నవ్వుతూ తనూ శృతి కలిపాడు రాంబాబు. ★

